
తెలుగు దినపత్రిక https://aksharagalam.com



# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

హైదరాబాద్
రంగారెడ్డి - మేడ్చల్

బుధవారం - 22 - జనవరి 2025 - పేజీలు - 4

## పథకాలకు అర్హులు వీరే..

- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హుల జాబితాలు సిద్ధం
- ప్రారంభమైన గ్రామసభల నిర్వహణ
- గ్రామసభ ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక
- కొత్త దరఖాస్తులూ స్వీకరణ

4



# జగద్గిరిగుట్టలో కబ్జాల గుట్టు వీడేనా ?

- భూదేవి హిల్స్ పేరుతో 348 లో, 336 లలో ప్రభుత్వ భూమి ఆక్రమణ కు కళ్లెం పడేనా...?
- పరికి చెరువు ఆక్రమణ  చెరవీడేనా....
- నేడు హైడ్రా కార్యాలయంలో విచారణ...



2






హైడ్రా ఎంట్రీతో జగద్గిరి గుట్ట లోని ప్రభుత్వ భూములు, పరికి చెరువును  ఆక్రమించుకున్న కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఏంజరుగుతుందో అని  భయపడు తున్నారు.నేడు కబ్జాలపై బుద్ధభవన్ లోని హైడ్రా కార్యాలయంలో విచారణ జరుగనుంది.  ప్రభుత్వ భూముల కబ్జాలు,చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కు పాదం మోపుతుంది. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ,ఇసుమంత కూడా కాంప్రమైజ్ కావడం లేదు. -సీటీ బ్యూరో,అక్షరగళం

## మారుమూల గ్రామాల్లో లయన్స్ సేవలు అభినందనీయం

**- ఎమ్మెల్యే వంశీకృష్ణ**






**ఆమనగల్లు, జనవరి 21 (అక్షర గళం) :** మారుమూల ప్రాంతాలలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కార్యక్రమాలను తాను పరిశీలిస్తున్నానని గ్రామీణ ప్రాంతాల్లో అత్యుత్తమ సేవలు అందిస్తున్న వారిని ప్రశంసించడం ప్రోత్సహించడం ఎంతో అవసరమని అయన చెప్పారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైద రాబాద్ స్టార్స్ ఆధ్వర్యంలో వంగూర్ మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్ని ప్రారంభించారు.  వైద్య బృందం 690 పైచిలుకు మందికి వైద్య సేవలు మందులు మధుమేహ నిర్ధారణ ఇసిజి 2డి ఎకో తదితర పరీక్షలు నిర్వహించారని క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ ఎల్సిఐఎఫ్ ఏరియా లీడర్ లయన్ నరేందర్, ఫస్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి, పిడిజి చెన్న కిషన్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ మరియు ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు కె వి యన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, తిరుపతి రెడ్డి, తెప్ప శ్రీను, జనార్ధన్ రెడ్డి, కండె ఓంకారం, చంద్రశేఖర్, బావండ్ల వెంకటేష్, మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బండెల రామ్ చంద్రా రెడ్డి, జూలూరి లింగయ్య రామ్ రెడ్డి, జూలూరి రమేష్, సంపత్, వెంకటస్వామి, స్టార్ క్లబ్ సభ్యులు సంతోక్ సింగ్, అశోక్ రెడ్డి, సంజీవ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ డివిజన్ సాధన కోసం ఆహ్వానం అందజేత

**ముఖ్య నాయకులను కలిసిన చేర్యాల జేఏసీ**



**అక్షరగళం చేర్యాల ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలో మంగళవారం రోజున డివిజన్ సాధన కోసం ఈనెల 30వ తేదీన గురువారం రోజున అఖిలపక్షాల ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద జరుప తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి రావాలని బిజెపి పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు,గారికి బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి, సిపిఎం ఎమ్మెల్సీ అయిన ఎలుగుబల్లి నర్సిరెడ్డి గారికి, మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య గారికి, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ గారికి, అలాగే టిడిపి పార్టీ అయినా రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జయ రామచంద్రర్,గారికి జేఏసీ ఆధ్వర్యంలో చైర్మన్ వకులంబరణం నరసయ్య పంతులు వారి ఆధ్వర్యంలో ఆహ్వానాలు అందించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ముత్యాల బాల నర్సయ్య, బూరుగు సురేష్ గౌడ్, వెంకట మావో, పుర్మా వెంకట్ రెడ్డి, ఒగ్గురాజు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ రవికుమార్ గౌడ్ కు అంతర్జాతీయ అవార్డు



**అక్షరగళం చేర్యాల ప్రతినిధి:**

కరాటేలో నైపుణ్యాన్ని సాధించి ఆ విద్యను నలుగురికి నేర్పుతున్న చేర్యాల పట్టణానికి చెందిన ఛాంపియన్ షోటోకన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, గ్రాండ్ మాస్టర్ బుడిగే రవికుమార్ గౌడ్ కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు ప్రధానం చేశారు. జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో ఎంతో మంది కరాటే విద్యార్థులను ఛాంపియన్లుగా తయారు చేస్తూ ఎన్నో బహుమతులు పొందటంలో విశేష పాత్ర పోషిస్తున్నాడు. కేజీ టూ పీజీ గురుకుల విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తూ పలు గురుకుల విద్యాసంస్థలలో కరాటే మాస్టర్లను తయారు చేస్తున్నాడు. అలాగే 100 పైగా విద్యార్థులకు కరాటే ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్థులకు కరాటే ఉచిత శిక్షణ ఇస్తున్నాడు. ఈ కార్యక్రమంలో 8 విదేశాల నుండి వచ్చిన ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్లు కేశవ్ అకాడమీ వారు బిర్లా సైన్స్ సెంటర్ ఆడిటోరియంలో శాలువాతో ఘనంగా సన్మానించి అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎనిమిది విదేశాల నుండి వచ్చిన కరాటే గ్రాండ్ మాస్టర్లు పాల్గొన్నారు. వారికి చిన్ననాటి కరాటే గురువు కరాటే మాస్టర్ ఎం. ఎస్ పాషా, మానవతా యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి అంజయగౌడ్, చిన్న నాటి కరాటే మిత్రులు, పూర్వ విద్యార్థులు అంబటి శ్రీనివాస్ గౌడ్, ఎండి.యూనీస్, రిటైర్డ్ ఆర్మీ ఎం.అశోక్, చెన్నూరు రమేష్, అంబటి శ్రీదర్ గౌడ్, అంబాల శ్రీనువాస్ గౌడ్, విధ్యార్థి నాయకులు పంతం రాజేష్, అతుకూరి కనకయ్య, లు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

# జగద్గిరిగుట్టలో కబ్జాల గుట్టు వీడేనా ?



**సీటీ బ్యూరో,అక్షరగళం**

హైడ్రా ఎంట్రీతో జగద్గిరి గుట్ట లోని ప్రభుత్వ భూములు,పరికి చెరువు ను ఆక్రమించుకున్న కబ్జాదారుల గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఏంజరుగుతుందో అని భయపడుతున్నారు.నేడు కబ్జాలపై బుద్దభవన్ లోని హైడ్రా కార్యాలయంలో విచారణ జరుగనుంది. ప్రభుత్వ భూముల కబ్జాలు,చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కు పాదం మోపుతుంది. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ,ఇసుమంత కూడా కాంప్రమైజ్ కావడం లేదు. తాజాగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్టలో ప్రభుత్వ సర్వే నంబర్ 348 లో కబ్జాలపై,జగద్గిరి గుట్ట వెంకటేశ్వర స్వామి గుండం కబ్జా, ఆలయ భూముల కబ్జాలపై ,అలాగే పరికి చెరువు ఆక్రమణలను హైడ్రా కమీషనర్ శుక్రవారం పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం అధికారులు ,స్థానికులు కార్యాలయంలో విచారణకు అన్ని పత్రాలు వివరాలతో కూడిన పూర్తి సమాచారంతో రావాలని కమీషనర్ రంగనాధ్ అధికారులను ఆదేశించారు.

### హైడ్రా కార్యాలయంలో విచారణ...

గత పదేళ్లుగాకోట్లాది రూపాయల విలువైన జగద్గిరి గుట్ట లో కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ సర్వే నంబర్లు 348 లో దాదాపు 10 ఎకరాల భూమిని అలాగే కూకట్ పల్లి మండలం కూకట్ పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 336 లో దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా విభజించి అమ్ముకున్నాడని ,అలాగే పరికి చెరువును కూడా పూడ్చి ఆక్రమించుకుని ప్లాట్లుగా చేసి అమ్ముకుంటున్నాడని సిపిఐ నాయకులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. నేడు జరుగనున్న విచారణలో జీహెచ్ఎంసీ ,రెవెన్యూ అధికారులు ఎలాంటి నివేదిక ఇవ్వనున్నారు. కమీషనర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో నేడు తేలనుంది.మొత్తానికి హైడ్రా ఎంట్రీతో కబ్జాదారుల గుండెల్లో రైల్లు పరుగెడుతున్నాయి.

# రానున్న రోజుల్లో నిజాం పేట్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తాం

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జనవరి 21, (అక్షర గళం) :**

రానున్న రోజుల్లో నిజాం పేట్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని డివిజన్ 1,15,17,19,20 లల్లోని పలు కాలనీలలో రూ.4.19 కోట్లతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నిజాం పేట్ కార్పొరేషన్ ను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచి మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృద్ధి పరచామన్నారు. జిల్లాలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా 15వ డివిజన్ పరిధిలోని పత్తికొండ చెరువు నుంచి



బెరేకా చర్చ్ వరకు రూ.8 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజ్ , సిసి రోడ్డు పనులకు, సాయిబాబా దేవాలయం వద్ద రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులు, రాజీవ్ గాంధీ నగర్ నందు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు, 17వ డివిజన్ నందు గల కౌసల్య కాలనీలో రూ.60 లక్షల వ్యయంతో గ్రంథాలయం , డ్వాక్రా బిల్డింగ్ నిర్మాణం, సాయి క్రిషాజ హిల్స్ నందు రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 1వ డివిజన్ లో రూ. 85.00 లక్షల తో చేపట్టనున్న సిసి రోడ్డు , స్టాం వాటర్ లైన్ పనులు, 19 డివిజన్ పరిధిలోని లక్ష్మీ కాలనీలో రూ.10 లక్షల తో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు, 20వ డివిజన్ పరిధిలో రూ.8.00 లక్షల తో చేపట్టనున్న స్టాం వాటర్ లైన్ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు, కాసాని సుధాకర్ ముదిరాజ్, గాజుల సుజాత, రాఘవేందర్ రావు, బాలాజీ నాయక్, జ్యోతి నరసింహారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, సలీమ్, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబశివా రెడ్డి, స్వామి, అజయ్ చౌదరి, ప్రదీప్, జశ్వంత్, వైయస్, మేకల మధుసూదన్, రవీందర్ రెడ్డి, శివ, ఖాన్, దూసకంటి వెంకటేష్, సలీం, మహిళా నాయకురాలు క్రిష్ణ మంజరి, స్వర్ణ కుమారి, యూత్ నాయకులు బద్రి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభం



**అక్షరగళం చేర్యాల ప్రతినిధి:**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలో భాగంగా ఈరోజు ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించారు. చేర్యాల పట్టణంలోని మొత్తం 12 వార్డుల గాను ప్రతిరోజు మూడు వార్డుల చొప్పున సభలో నిర్వహించి ప్రతి వార్డు సభలలో మొదటిగా అర్హుల వారందరికీరేషన్ కార్డుల లబ్ధిదారులఎంపిక, రెండవదిగా పేదలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సభలు నిర్వహించి విషయం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి అంకుగారి స్వరూప రాణి,మున్సిపల్ కమిషనర్ ఎస్ నాగేందర్,మూడు వార్డుల కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలి చంటి, చేర్యాల పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మున్సిపల్ అధికారులు మూడు వార్డుల ప్రజలు వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**అక్షరగళం చేర్యాల ప్రతినిధి:**



కొమురవెల్లిమండలంలోని తపాస్పల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సాంకేతిక సహకారంతో ఉచిత గర్భకోశావ్యాధుల చికిత్స శిబిరము నిర్వహించడం జరిగినది. ఈ శిబిరానికి 60 పశువులు రాగ వాటికి స్థానిక డాక్టర్ కాముని నితిన్ గర్భకోశ వ్యాధుల నిర్ధారణలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది.50 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగినది. డాక్టర్ నితిన్ మాట్లాడుతూ పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో గోపాల మిత్ర సేవలను వినియోగించుకోవాలని అన్నారు.అదేవిధంగా ఎదకురాని మరియు చూడి నిలవని పాడి పశువులను ఈ శిబిరాలలో వైద్య పరీక్షలు చేయించుకొని తిరిగి చూడి నిలిచే విధంగా చూసుకోవాలని రైతులకు సూచించారు.ఈ శిబిరానికి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ ఏ జైపాల్ రెడ్డి,జేవివో SD పాషా,గోపాల మిత్రులు కే వెంకట్ రెడ్డి,సిహెచ్ సాయిలు,కే రాములు, డి కనక మురళి,స్థానిక విజయ పాలకేంద్రం అధ్యక్షులు R సిద్దులు మరియు డైరెక్టర్లు పాడి రైతులు విజయవంతం చేయడం చేశారు.

# 'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

**ఆమనగల్లు, జనవరి 21 (అక్షర గళం) :**

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కల్వకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నర్సింహా, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెక్కల లక్ష్మణ్ కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని అయ్యప్ప దేవాలయ ఆవరణలో నూతనంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడిగా ఎన్నికైన విక్రమ్ రెడ్డిని పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ.. బూత్ కమిటీలు, మండల, జిల్లా, రాష్ట్ర నాయకుల సమన్వయంతో కార్యకర్తలు ముందుకు సాగడంతో క్రియాశీల సభ్యత్వ నమోదులో జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టి ప్రధాని మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి గురించి ఇంటింటికి వివరించి అధికార పార్టీ దిమ్మ తిరిగేలా బీజేపీ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం కో కన్వీనర్ రవిరాథోడ్, విష్ణు, ప్రవీణ్ రెడ్డి, సాయిబాబ, అశోక్, తల్లోజు శ్రీను, పవన్ కళ్యాణ్, శ్రీనివాస్, కృష్ణ, గుజ్జరి శ్రీను, పాలాది శ్రీను, సంపంగి శ్రీనివాస్, కేశవులు, పాపయ్య, బాలు, జగన్, శ్రీకాంత్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.



# అర్హత ఉన్నవారందరికి సంక్షేమ పథకాలు

**అక్షరగళం చేర్యాల ప్రతినిధి:**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో పాల్గొన్నారు. గ్రామ సభల సందర్భంగా ప్రజా పాలన గ్రామ సభ ఉద్దేశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నేటినుండి 24 వ తేదీ వరకు మూడు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఆ వెరిఫికేషన్ జాబితాను గ్రామసభలలో సభ్యులకు వినిపించి అనర్హులు మరియు అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి ఇక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుంది అని అన్నారు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఈజీఎస్ లో కూలీలుగా పనిచేసే భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని అదేవిధంగా వ్యవసాయ యోగ్యం కానీ రాళ్లు రప్పలు ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల కింద పైన భూమి, రహదారులు, వెంచర్లు తదితర భూములకు రైతు భరోసా ఇవ్వడం కుదరదని తెలిపారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి మరియు కార్డులో మార్పులు చేర్పుల కోసం ప్రజా పాలన కార్యక్రమం మరియు సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డాటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారి జాబితా సిద్ధం చేయడం జరిగిందని ఆ జాబితాలో అభ్యంతరాలు మరియు అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారు సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ/ వార్డు సభల సమావేశానికి రానివారు మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇల్లు లేని వారిలో సొంత ఇంటి జాగా ఉండి కొంత మంది సొంత ఇంటి జాగా లేని వారు మరియు నివాసానికి యోగ్యం కానీ ఇండ్లలో ఉంటున్న వారు చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి లిస్టు తయారు చేయడం జరిగిందని ఆ లిస్టులో పేరు లేని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మొత్తానికి ఇల్లు లేని వారు, పూరి గుడిసెలు, పెంకుటిన్లలో నిర్వహించే వారికి, వితంతువులకు, దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్ లకు మరియు వ్యవసాయ కూలీలకు ప్రాధాన్యత క్రమంలో ఇల్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ కాబట్టి గ్రామ/వార్డు సభలో చదివే లిస్టులో పేర్లు లేని వారు ఎవరు ఆందోళన చెందకుండా గ్రామ/పట్టణ సభలు మరియు మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాలు, కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమాలలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన మన అందరి లక్ష్యం

**అక్షరగళం చేర్యాల ప్రతినిధి:**



మండలంలోని ఆకునూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డుల కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ రేషన్ కార్డ్స్ 117 అప్లికేషన్లు వచ్చాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 77 మందికి రావడం జరిగిందని మండల ఎమ్మార్వో ఆధ్వర్యంలో తెలియజేయడం చేశారు. దాదాపు ఆకునూరు గ్రామంలోని వెయ్యి మందికి పైగా గ్రామస్తులు వచ్చి ప్రజా పాలనను విజయవంతం చేశారు.ఆకునూరు గ్రామంలో 900 మందికి రైతు రుణమాఫీ ఏడు కోట్ల 50 లక్షల రూపాయలు గ్రామంలో రుణమాఫీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో చేర్యాల ఎమ్మార్వో సమీర్ అహమ్మద్ ఖాన్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ చేర్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రవి,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బుమని బాలరాజు మాజీ సర్పంచ్ వెలగల రఘువీర్ రణం శ్రీకాంత్ అనుముల రాజశేఖర్ మెంటే ఉపేందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాన పథకానికి ఆర్థిక సహాయం

**అక్షరగళం చేర్యాల ప్రతినిధ :**



శ్రీ కొమురెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో నిత్యప్రసాద వితరణశాలకు హైదరాబాదుకు చెందిన రాగం సంజయ్ యాదవ్ మరియు రాగం జగ్గయ్య యాదవ్ లు ఇరువురు కలిసి మా వంతు విరాళంగా 1,00,116/- రూపాయలు అందించారు. మల్లన్న మాఇంటి ఇలవేల్పుగా భావిస్తామన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వచ్చి కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ గారు మాట్లాడుతూ దేవాలయానికి దాతలు ఎంతో మంది అవసరం అన్నారు. త్వరలోనే వందరూముల సత్ర నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఆలయ కార్యనిర్వాదికారి రామాంజనే యులు,ఏఈఓ బుద్ధి శ్రీనివాస్,పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు

**అక్షరగళం చేర్యాల:**





జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు కొమురవెల్లి ఎస్ఐ రాజు, సిబ్బందితో కలిసి కొమరవెల్లి మండల కేంద్రంలో కిష్టంపేట గ్రామంలో యువకులకు గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. గ్రామ యువకులు మహిళలు నాయకులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు









ఆమనగల్లు, జనవరి 21 (అక్షర గళం) :

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ వసంత అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 1,4,6,7,11,14 వార్డులలో ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల నూతన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు కృష్ణ నాయక్, బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్, దివ్య శ్రీకాంత్, విజయ్ కృష్ణ, శెట్టిమల్ల చెన్నకేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, జిల్లా నాయకుడు అబ్దుల్ ఆలీం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, నాజర్ మరియు మున్సిపల్ అధికారులు ఉన్నారు. మండలంలో ప్రజాపాలన గ్రామసభలు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీడీవో కుసుమ మాధురి అన్నారు. మంగళవారం మండలంలోని కోనాపూర్, ఆకుతోట పల్లి, చింతల పల్లి, కొత్తకుంట తండా, చెన్నంపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై గ్రామసభలో అవగాహన కల్పించి, నూతన దరఖాస్తులను స్వీకరించారు. వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్, ఏఈఓలు భూదేవి, నిఖిత, నిఖిత, ప్రభావతి, మీనాక్షి ఉన్నారు.

**చింతలపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ విజయవంతం..**

మండల పరిధిలోని చందాలపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం మండల తహసీల్దార్, ప్రత్యేక అధికారి సిహెచ్ లలిత ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ పథకాల అమలు కార్యక్రమం నిరంతర ప్రక్రియని అమలుకాని లబ్ధిదారులు నిరాశ చెందకుండా మిగతా విడుదల లబ్ధి పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నికిత, జూనియర్ అసిస్టెంట్ సులోచన, సబ్ ఇన్స్పెక్టర్ యాదయ్య, గ్రామ కార్యదర్శి పవన్ కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పు శ్రీశైలం, యాదయ్య, రామ్ రెడ్డి, కుమార్, ప్రతాప్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పథకాలకు అర్హులు వీరే..

*** రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హుల జాబితాలు సిద్ధం**
*** ప్రారంభమైన గ్రామసభల నిర్వహణ**
*** గ్రామసభ ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక**
*** కొత్త దరఖాస్తులూ స్వీకరణ**

ఆమనగల్లు, జనవరి 21 (అక్షర గళం) :



ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల అర్హుల జాబితాలపై మంగళవారం నుంచి గ్రామ, వార్డు సభలు ప్రారంభమయ్యాయి. ఈ నాలుగు పథకాలపై ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించి అర్హుల జాబితాను తయారు చేశారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు గ్రామసభలు నిర్వహించి ఇప్పటికే తయారు చేసిన అర్హుల జాబితాను గ్రామసభలో ప్రదర్శించి గ్రామసభ ఆమోదం తీసుకోనున్నారు. ఈ నెల 26న జరగనున్న గణతంత్ర వేడుకల సందర్భంగా ఈ పథకాలను కలెక్టర్, ప్రజాప్రతినిధులు అట్టహాసంగా ప్రారంభించనున్నారు.

**నాలుగు రోజుల పాటు గ్రామసభలు...**

మంగళవారం నుంచి 24వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నారు. ఈ పథకాల అర్హుల జాబితాలను గ్రామసభల్లో ఒక్కోటిగా చదివి వినిపిస్తారు. అందులో ఎలాంటి అభ్యంతరాలు వచ్చినా పరిగణనలోకి తీసుకుంటారు. వాటన్నింటిని లిఖిత పూర్వకంగా రికార్డుల్లో పొందుపరుస్తారు. వాటి పరిష్కారానికి చర్చలు తీసుకుంటారు. ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే సంబంధిత పథకం అర్హుల జాబితాను గ్రామసభ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రకటిస్తారు.

**కొత్త దరఖాస్తుల స్వీకరణ..**

నాలుగు పథకాలకు సంబంధించి సిద్ధం చేసిన అర్హుల జాబితాలో పేర్లు లేని.. అర్హత కలిగిన వారు ఎవరైనా ఉంటే తిరిగి మళ్లీ దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అంతేగాకుండా ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు ఇచ్చినా గ్రామసభల్లో తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## వార్డుసభల్లో భాగస్వాములు కావాలి

ఆమనగల్లు, జనవరి 21 (అక్షర గళం) :



ఆమనగల్లు మండల పరిధిలో బుధవారం జరిగే గ్రామ సభలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగస్వామ్యమై అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా పథకాలు అందే విధంగా కృషిచేయాలన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ కమిటీలు అర్హులకే సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ అందించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీకి లబ్ధి చేకూరేలా పార్టీ శ్రేణులు పాటుపడాలని సూచించారు. అదేవిధంగా మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో ఉదయం 10 గంటలకు ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

**మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం**

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 21, (అక్షర గళం) :

దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. మంగళవారం తూంకుంట మున్సిపాలిటి పరిధిలోని ఉప్పర్ పల్లి 2వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు కంగారు పడకుండా ఇప్పుడు నిర్వహిస్తున్న గ్రామసభలలో, వార్డు సభలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అయిన సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలలో, వార్డు సభలలో ప్రదర్శనలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం శామీర్ పేట మండలంలోని బొమ్మరాశిపేటలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టరు పాల్గొన్నారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా రూ.12 వేలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభ, వార్డు సభలలో అధికారుల దృష్టికి తీసుకురావలసిందిగా సూచించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట తహసీల్దారు యాదగిరి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్, ఎంపిడిఓ మమతా బాయి, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.